తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
05 జనవరి 2026
పేజీలు : 04




## అక్రమ కట్టడాలు అక్షరాల నిజం

- ఒప్పుకున్న మున్సిపల్ అధికారులు
- సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి..
- ముందుగానే వరుస కథనాలు ప్రచురించిన జనంసాక్షి
- చర్యలకు వెనుకడుగేందుకో మరి..?

మెయిన్‌లో..

## ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా..
# అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతా

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్‌నగర్, డిసెంబర్ 04 (జనంసాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక కాలనీలో దశలవారీగా సుమారు 1 కోటి 84 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కాలనీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని వారు ప్రశంసించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వారి పాలనలో సిద్ధి వినాయక కాలనీ అభివృద్ధి చెందిందని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందిన కార్పొరేటర్ ని శాలువతో ఘనంగా సత్కరించి, రానున్న రోజుల్లో వారు రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడం తన



ప్రధాన బాధ్యతని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రస్తుతం తమ పదవీకాలానికి కేవలం ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, సిద్ధి వినాయక కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని వారు హామీ ఇచ్చారు. సిద్ధి వినాయక కాలనీ పరిసర ప్రాంతాలైన దత్తాత్రేయ కాలనీ, వసంత్ నగర్ కాలనీ, కోలన్ శివ రెడ్డి పరిసర కాలనీలకు ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న భూగర్భ డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్యపై వారు వివరించారు. మదర్ డైరీ పరిధిలోని పైప్‌లైన్ ద్వారానే అవుట్ కలపాల్సిన పరిస్థితి ఉండగా గతంలో ఎందరో ఎన్నో ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమస్యను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి తెలియజేయగానే, ఆయన స్వయంగా మదర్ డైరీ యాజమాన్యంతో చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని వారు తెలియజేశారు. అక్కడే కూర్చుని మరి భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ అవుట్‌లెట్ కలిపేలా చర్యలు తీసుకున్నారని కాలనీవాసులు గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు సంఘీ అశోక్, కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాని, రాజాశేఖర్, వీరేష్, రామ్ బాబు రెడ్డి, శ్రీనివాస్, అమిత్, రమణ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాల లక్ష్మి, కొత్త కిషోర్ గౌడ్




**బోడుప్పల్ (జనంసాక్షి) :** చెంగిచెర్ల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పలువురు రాష్ట్ర గౌడ సంఘం నేతలు, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గౌడ సంఘాలు సమిష్టిగా ఏకమైనప్పుడే మన పదవులు మనకు దక్కుతాయని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రతి గౌడ బిడ్డ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, చెంగిచెర్ల గౌడ సంఘం సభ్యులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యుడిలా టీతాగిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా

### చిరు వ్యాపారిని ఆత్మీయంగా పలకరింపు


ఓ సాధారణ టీ కొట్టు వద్ద ఆగి సామాన్యుడిలా..

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** నిత్యం బిజీ బిజీగా ఉండే రాజకీయ నేతలు రోడ్డుపై వెళ్తున్నప్పుడు చిరు వ్యాపారుల దగ్గర ఆగి వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ కొద్దిసేపు వారితో సమయం కేటాయిస్తారు. రాజకీయ ఒత్తిళ్లు సవాలక్ష సమస్యలతో సతమతమయ్యే నేతలు అప్పుడప్పుడు రోడ్డుపక్కనే బిజినెస్ చేసే చిరు వ్యాపారులను కలిసి, వారు తయారు చేసిన పదార్థాలను తిని సంతోష పడుతుంటారు. ఇదే తరహాలో సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల బహిరంగ సభ ఆదివారం కరీంనగర్ జరగగా ఈ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో శనిగరం గ్రామం వద్ద ఓ సాధారణ టీ కొట్టు వద్ద ఆగి సామాన్యుడిలా టీ తాగి చిరు వ్యాపారిని ఆత్మీయంగా పలకరించారు. చుట్టుపక్కల వారు చూసి కమ్యూనిస్టులు అంటే ఇలా ఉండాలి అని వారి ఆత్మీయ పలకరింపు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారి వెంట సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుపాక అనిల్ కుమార్, పల్లె నర్సింహా, కనుకుంట్ల శంకర్, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఉన్నారు.

## నిరాశ్రయులు, అనాథలకు ఔషధాలు, దుస్తుల పంపిణీ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరాశ్రయులు, అనాథలకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రుగ్మతులతో బాధపడు తున్న వారికి అవసరమైన ఔషధాలను అందజేసి, ప్రమాదాలకు గురైన వారికి ప్రథమ చికిత్సను అందించారు. వివక్షకు



గురైన మాకు ఎప్పటికప్పుడు ఎదో ఒకరూపంలో సహాయం అందిస్తున్నారని స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ సేవా కార్య క్రమంలో డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## నేడు మండల కార్యవర్గ సమావేశం



మర్పల్లి జనవరి 04 (జనంసాక్షి): నేడు మండల వీరశైవ లింగాయత్ కార్యవర్గ సమావేశం, 2026 నూతన క్యాలండర్ ఆవిష్కరణ జరుగుతోందని మర్పల్లి గ్రామ కమిటీ వీరశైవ లింగాయత్ ఉపాధ్యక్షుడు మడుపతి సంగమేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఈ సంగమేశ్వర దేవాలయ ఆవరణలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వీర శైవ లింగాయత్ అధ్యక్షుడు వీర్ శెట్టి, గౌరవ అధ్యక్షులు శివకుమార్ పాల్గొంటారని, మండల పరిధిలోని గ్రామాలలోని లింగాయత్ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం

### నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ఉప్పల్ జనవరి 04 (జనంసాక్షి): చిలుక నగర్ లో శ్రీ మార్కండేయ పద్మ శాలి సంక్షేమ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ నీ ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలి సంఘం సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. సంఘం ఐక్యతతో ముందుకు సాగుతూ విద్య, ఉపాధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ,ప్రెసిడెంట్ సకీనాల ప్రసాద్ , సంఘం నాయకులు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజన్న జన్మదిన

### సందర్భంగా రక్తదాన శిబిరం

నిజాంపేట్ డిసెంబర్ 4(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమకారుడు, పేదల పెన్నిధి మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదిన శుభ సందర్భంగా నిజాంపేట రాజీవ్ గృహకల్ప లో (మెడికల్ షాప్) అవినేని రమేష్ ఆదివారం రోజు మొదట బల్కంపేట లోని ఎల్లమ్మ ,పోచమ్మ ఆలయంలో తన అభిమాన ఆరాధ్య దైవంగా భావి ంచే ఎమ్మెల్సీ శంబిపూర్ పూర్ రాజు ఆయురారోగ్యాల తో పాటు భవిష్యత్తు లో ఎన్నో అత్యుత్తమ పదవి బాధ్యతలు స్వీకరించాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప రమేష్ నివాసం వద్ద , అవినేని రమేష్ ఆధ్వర్యంలో, సెంట్ తెరిసా ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కొరకు ఉపయోగపడేందుకు నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమానికి అవినేని రమేష్ టీం, అభిమానులు తమ వంతు సేవలు సుమారు 20 మంది యువకులు రక్తదాన సేవా శిబిరంలో పాల్గొని సేవ లందించారు. అనంతరం ఎమ్మెల్సీ నివాసానికి తరలివెళ్ళి ఎమ్మెల్సీ శంబి పూర్ రాజు ను ఘనంగా సత్కరించి , ఎమ్మెల్సీ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి తన అభిమానాన్ని తెలియచేశారు , అనంతరం దుండిగల్ గండి మైసమ్మ సమీపంలోని పల్లవి అనాధ ఆశ్రమంలో సుమారు 60 మంది వృద్ధులకు, పండ్లతోపాటు అన్న దాన కార్యక్రమంలో పాల్గొని నిరు పేదలకు సేవలు చేసి ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు పట్ల తనకున్న అభిమానాన్ని తెలియ జేశారు అవినేని రమేష్. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సాగర్, వినయ్, నరేష్, డేవిడ్, రవీందర్ రెడ్డి, డాక్టర్ రహీం అజయ్ అజయ్ పాల్గొన్నారు.



# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- చందానగర్ గ్రామ సర్పంచ్ తోక మురళికృష్ణ
- సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించిన గ్రామ రేషన్ డీలర్ కట్ట ప్రభావతి




మొయినాబాద్, డిసెంబర్ 04,(జనంసాక్షి): అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని, గ్రామ సర్పంచ్ తోక మురళికృష్ణ పేర్కొన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ రేషన్ డీలర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని చందానగర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ రేషన్ డీలర్ కట్ట ప్రభావతి గ్రామప చాయతీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ కట్ట ప్రభావతి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని, తమకు రావలసి న కమిషన్, బకాయిలు, గౌరవ వేతనం, పెంచాలని, సర్పంచ్ ద్వారా ప్రభు త్వానికి విన్నవించారు. సానుకూలంగా సంధించిన గ్రామ సర్పంచ్ తోక మురళికృష్ణ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో రేషన్ డీలర్ల పాత్ర ఎంతో కీలకమని అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాన్నని, తెలిపారు. రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుమ్మరి రాజు, వార్డు సభ్యులు వీరేష్, చాకలి వసంత నవీన్, కుమ్మరి భాస్కర్, కిస్టాపురం మహేం దర్, పగడాల ఉషా ప్రభాకర్, ఎండీ. రైసా హాసన్, పూజారి వరలక్ష్మీ రాజు, గ్రామ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### కురుమలు ఐక్యమత్యంతో ముందుకు వెళ్ళాలి

### మాజీ కార్పొరేటర్ కవిడే పోచయ్య కురుమ



బోడుప్పల్ (జనంసాక్షి): కురుమలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ కవిడే పోచయ్య అన్నారు. ఆదివారం చండీశ్వరా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ సభ్యుల ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం పీర్జాదిగూడ చండేశ్వర కురుమ సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు కొడే పోచయ్య కురుమ,అధ్యక్షులుగా మద్దూరి యాదగిరి కురుమ,ఉపాధ్యక్షులుగా గుత్తి శేఖర్ కురుమ,మాదారం మనోజ్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా జోగు మల్లేష్ కురుమ, కోశాధికారి నోముల శ్రీనివాస్ కురుమ,సహాయ కార్యదర్శులుగా మద్దూరి చంద్ర శేఖర్ కురుమ,మంగ ఐలయ్యకురుమ లు ఎన్నికైన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మద్దూరి యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడ కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘం బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు బాలరాజు కురుమ,కృష్ణ మూర్తి కురుమ, నవీన్ కురుమ, ఏనుగు శ్రీశైలం కురుమ, వెంకటేష్ కురుమ, దయ్యాల శ్రీనివాస్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## కీసర సర్కిల్‌తో యాప్రాల్ వాసుల

### తిప్పలు: ఎమ్మెల్యేకు వినతి



మల్కాజిగిరి జనవరి 4 (జనంసాక్షి): జీహెచ్ఎంసీ పునర్విభజనలో యాప్రా ల్‌ను కీసర సర్కిల్‌లో కలపడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని వెంటనే మార్చాలని కోరుతూ స్థానికులు ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. యాప్రాల్ నుండి కీసరకు వెళ్లాలంటే 17 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, సామాన్యులు అధికారులను కలవలేకపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యాప్రాల్, కౌకూర్ ప్రాంతాలను కలిపి నూతన డివిజన్‌గా ఏర్పాటు చేసి, దానిని అల్వాల్ లేదా మల్కాజిగిరి సర్కిల్‌లో కలపాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరంచంద్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రమేష్, సాయి కృష్ణ గౌడ్, శోభ, భవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు

### కైట్ పండుగ



మర్పల్లి జనవరి 04 (జనంసాక్షి): విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు వాళ్లలో నూతన ఉత్తేజం తీసుక వచ్చేందుకు రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో ఆదివారం గాలిపటాలను ఎగర వేయడం జరిగిందని ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామ ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర గ్రామాల నుండి వచ్చి వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు గాలిపటాలు ఎగరవేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## మాస్టర్ అథ్లెట్స్‌లో రంగారెడ్డి జిల్లా రన్నరప్...

# హర్షం వ్యక్తంచేసిన కొండా విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి, జనవరి 04 (జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఈ భాగంలో నిర్వహించిన పోటీలలో భాగంగా రంగారెడ్డి జిల్లా రన్నర్ ప్ గా నిలిచింది. ఈ మేరకు శేరిలింగంపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రంగారెడ్డి జిల్లా రన్నర్ నిలవడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా పథకాలు పోందిన వారికి నగదు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్రస్థాయి మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా రన్నర్ ప్ గా నిలిచి రెండో స్థానంలో నిలవడం పట్ల కొండ విజయ్ కుమార్ హర్షాతిరేకం వ్యక్తం చేశారు. అనంతరం పథక విజేతలకు ఆయన ప్రత్యేక అభినందనలు. చందానగర్ లోని భావ్యం బంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొని పథకాలు సాదించిన పథకాల విజేతలకు ప్రత్యేక సన్మానం తోపాటు నగదు బహుమతిని విజయ్ కుమార్ అందచేశారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆద్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాస్టర్ ఆథ్లెట్ పోటీల్లో గత 3 సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. హోప్ ఫౌండేషన్ ద్వారా పథకాల విజేతలకు కొండా విజయ్ కుమార్ తో కలిసి ఆయన నగదును అందచేశారు.



రంగారెడ్డి జిల్లా నుండి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 29 బంగారు , 23 సిల్వర్ , 19 బ్రాంజ్ పథకాలను సాధించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, జిల్లా గౌరవ ఆద్యక్షుడు నూనె సురేందర్, కార్యదర్శి స్వాతిగౌడ్ , ట్రెజరర్ శివలీల రెడ్డి , లక్ష్మీ , భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

- నూతన సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ప్రతిష్టాపన
- స్లాబ్ నిర్మాణానికి సుమారు రూ,8 లక్షలు విరాళం ప్రకటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి జనవరి 04(జనంసాక్షి):** దేవాలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండలంలోని బల్సుల పల్లి తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవలాల్ మహారాజ్, హనుమాన్, తుల్జా భవాని,మరియు లింగబసవేశ్వరస్వామి వార్ల గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరైనరు.ఈ సందర్భంగా ఆయనకు గిరిజన నాయకులు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్,హనుమాన్,లింగబసవేశ్వర స్వామి మరియు తల్జాభవాని మాత ఆలయ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్సులపల్లి తండాలో ఇంత పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఆలయాలు నిర్మించడం మంచి పరిణామం అన్నారు.ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా స్లాబ్ నిర్మాణానికి అవసరమైన రూ.8 లక్షల స్టీల్ ను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మన ఆధ్యాత్మిక సంపద అని,మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలైన



దేవాలయాలు,కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్ తరాలకు గొప్ప ప్రయత్నాలని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్,మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్,ప్రెసిడెంట్ కిషన్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్,వస్య నాయక్,జనరల్ సెక్రటర్ యాదగిరి,జాయింట్ సెక్రటరీ రమేష్,బాలకృష్ణ, ట్రెజరర్ రవి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్, రాజేష్ నాయక్‌లతో పాటు మహిళలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నార్సింగి మల్లన్న స్వామి కళ్యాణానికి ఆహ్వానం

**రాజేంద్రనగర్,జనవరి4(జనంసాక్షి):** జనవరి 18న నార్సింగి గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో జరిగే మల్లికార్జున స్వామి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృప పొందాలని దేవాలయ కమిటీ సభ్యుడు, నిర్మాణ నిర్వాహకుడు, గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం దేవాలయ ప్రాంగణంలో మల్లికార్జున స్వామి దేవాలయ కాలమానిని, అలాగే మల్లన్న స్వామి బోనాల ఉత్సవాల పత్రికను స్థానిక గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఆవిష్కరించి గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, మాజీ ఎంపిటిసి సాయిరాం ముదిరాజ్, రాజీవ్ గాంధీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## యాచారం పోలీస్ స్టేషన్‌లో మహిళ పై అత్యాచారం కేసు నమోదు

**యాచారం, జనవరి 4(జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని తమ్మలోని గూడ గ్రామంలో పౌల్ట్రీ ఫామ్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్న పంతం సాయి కిరణ్ అదే పౌల్ట్రీ ఫార్మ్ లో కూలిగా పనిచేసే మహిళపై బలవంతంగా అత్యాచారం చేశాడని బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.



## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్ కు మార్చాలని ఎమ్మెల్యే కి వినతి



**నిజాంపేట్ డిసెంబర్ 4(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్ కు మార్చాలని దుండిగల్ మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ సూరారం చౌరస్తాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అనేకమంది తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండడం వల్ల తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఎదురవుతుందని వాహనాలు పార్కింగ్ చేసే సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాక కార్యాలయం చిన్న స్థలంలో ఉండడం కారణంగా ప్రజలు వేచి ఉండడానికి తగిన సదుపాయం లేదని కాబట్టి వెంటనే దుండిగల్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న భవనానికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చినట్లయితే ట్రాఫిక్ రద్దీతోపాటు వాహనాల పార్కింగ్ కు విశాలవంతమైన స్థలం ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించే ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం ఏర్పాటు అవుతుందన్నారు. దీనిపై స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సామెల్ రాజ్

**మహేశ్వరం,జనవరి4(జనంసాక్షి):** మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నిక కావడంతో మంఖాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు సామెల్ రాజ్ ఆదివారం సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా సామెల్ రాజ్ మాట్లాడుతూ.. .రాబోయే మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్ డిసెంబర్ 4(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ పాక్స్ డైరెక్టర్ మిద్దెల బాల్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బండ మహేందర్, జిన్నారం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నానక్ నగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



**యాచారం, జనవరి 4 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న నానక్ నగర్ పీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సంగేమ్ చైతన్య రాజు తో కలసి ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. క్రీడాల వల్ల యువకులు శారీరకంగా, మానసిక దృడత్వంతో పాటు, స్నేహాభావం పెంపొందించడానికి క్రీడలు ఎంతోగాను దోహదపడుతాయని పేర్కొన్నారు. రాబోయే ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికల కు వెళ్లాలని బిసి వాదం బలంగా వినిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నేషనల్ బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, రాష్ట్ర బిసి ఉమెన్ ప్రెసిడెంట్ పద్మ,నేషనల్ ఉమెన్ ప్రెసిడెంట్ అనురాధమ్మ,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్,స్టేట్ బిసి స్టూడెంట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ అభిలాష్ క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి మున్సిపాలిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ యూసుఫ్ నియామకం



**శామీర్ పేట్, జనవరి 4 (జనంసాక్షి):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ మైనారి టీ సెల్ అధ్యక్షులుగా కేశవరం గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ నియమి ంచబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి నన్ను మరొకసారి అధ్యక్షులుగానియమించి నందుకు మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కి మరియు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ కి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దోస కాయల వెంకటేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గత 17 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నానని ఇక మీద కూడా పార్టీకి కష్టపడి ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చి నా సేవలు కొనసాగిస్తానని అన్నారు.

## టీఎన్జీవో ల్యాండ్ సర్వేయర్ అండ్ రికార్డు అధికారులు టిఎన్జిఓ నాయకులను కలిశారు

**మోమిన్ పేటఎజనవరి 04 (జనంసాక్షి):** 2026 నూతన సంవత్సరం సందర్భంగా టీఎన్జీవోతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ ఛైర్మెన్ మారం జగదీష్ ని, కార్యదర్శి ముజిబ్ ని, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు ని, టీఎన్జీవో రాష్ట్ర సర్వే డల్యాండ్ రికార్డ్స్, అధ్యక్ష కార్యదర్శులు ,మరియు వారి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దాసరి ప్రశాంత్ కుమార్ కార్యదర్శి జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ విక్టరీ అడిగే సుధాకర్, సదానంద్,శ్రవణ్, విజయ్ పాల్గొన్నారు.




సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎమ్. రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.



## తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 2026 డైరీ ని ఆవిష్కరించిన డాక్టర్ మోతుకూరి రాంచందర్

**హయత్ నగర్, జనవరి 04 (జనంసాక్షి):** తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ డైరీ 2026ను హైదరాబాద్ నారాయణగూడ లోని ఏఐటీయూసీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ప్రముఖ సైకాలజిస్టు, విద్యావేత్త, మానసిక ఆరోగ్య ఉద్యమ కర్త డాక్టర్ నౌముల వెంకట్ ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. మానసిక ఆరోగ్య అవగాహన, వృత్తి పరమైన అభివృద్ధి, సంఘ భవిష్యత్ కార్యాచరణపై ఆయన స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "సైకాలజీ 100 టాక్స్" కార్యక్రమంలో సేవలం దించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నౌముల వెంకట్ మాట్లాడుతూ సైకాలజిస్టుల కోసం ప్రత్యేకమైన కౌన్సిల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. వృత్తి పరమైన గుర్తింపు, నైతిక ప్రమాణాలు, చట్టబద్ధ రక్షణ కోసం ప్రభుత్వం ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. మోతుకూరి రాంచందర్ మాట్లాడుతూ సైకాలజీ రంగానికి




అందిస్తున్న విశేష సేవలు, నాయకత్వం, వృత్తి పరమైన అభివృద్ధికి చేసిన నిరంతర కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని తెలిపారు. సైకాలజిస్టుల కోసం ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## మణికొండ సంక్రాంతి సంబరాలు

### 2026 ఘనంగా నిర్వహణ



**రాజేంద్రనగర్, జనవరి 4(జనంసాక్షి):** మణికొండ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కమ్మ లక్ష్మి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో హిమాయత్ సాగర్ రోడ్డులోని సంధ్య గార్డెన్‌లో ఆదివారం "మణికొండ సంక్రాంతి సంబరాలు?2026" భారీగా నిర్వహించారు. హైదరాబాద్ నలుమూలలతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా సుమారు 10 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్య, జనసేన ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టీవీ5 సీఈవో మూర్తి, రాజకీయ విశ్లేషకులు అప్పసాని రాజేష్, అంకం చౌదరి తదితరులు హాజరై ప్రసంగించారు. పట్టణంలోనే గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయం అని ఎమ్మెల్యే శంకరయ్య పేర్కొన్నారు. సాంస్కృతిక ద్వారం, గంగిరెద్దుల ఆటలు, పంటల సొబగులు, పిల్లల కోసం ఆటలు, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కోడిపందాలు నిర్వహించకపోయిన ఆ కోడిపందాలు వాడే కోళ్ల పేరిట ఎంట్రీ ఫ్రీగా ఉంచి, లక్కీ డ్రా ద్వారా మూడు లక్షల రూపాయల బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సంబరాలు సంస్కృతి పరిరక్షణకు మాదిరిగా నిలిచాయని పాల్గొన్నవారు అభినందించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్

**తాండూరు జనవరి 4(జనంసాక్షి):** మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. తాండూరు పట్టణం ఇంద్రానగర్ 5వ వార్డ్ తన ప్రధాన అనుచరుడు, వీరాభిమాని షేక్ ఖాసిం మాతృమూర్తి బిస్మిల్లా బేగం శనివారం సాయంత్రం అకాల మరణం చెందారు. విషయాన్ని ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఫయాజ్ డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చాడు. దీంతో ఆదివారం డాక్టర్ సంపత్ కుమార్ మృతురాలి కుటుంబానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సంపత్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు ఉన్నారు.



## మల్లాపూర్ డివిజన్ నివాసి హరి కుటుంబానికి అండగా నెమలి అనిల్ కుమార్

### 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందచేత



**నాచారం (జనంసాక్షి) :** గత కొన్నిరోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందులు పడ్తున్న మల్లాపూర్ డివిజన్ లోని న్యూ భవాని నగర్ కాలనీ వాసి హరి కుటుంబానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అండగా నిలిచారు. మల్లాపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమచారంతో హరి కుటుంబాన్ని వారి నివాస ంలో నెమలి అనిల్ కుమార్ పరామర్శించి 10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి తగిన పథకాలు ఇప్పించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్బంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ అక్బర్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్ హోస్ట్ శిక్షణ పొందుతున్న విద్యార్థినికి ఆర్థిక సాయం

### లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి జనవరి 04(జనంసాక్షి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండలంలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన బండగల్ల అంజయ్య మల్లమ్మ,ల కూతురు బండగల్ల కీర్తీ ఎయిర్ లైన్స్ లో ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ఎయిర్ హోస్ట్ జాబ్ కోరకై ట్రైనింగ్ పొందుతున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన కీర్తి,తను అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డు కాకూడదనే తపనతో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తన వంతు సాయంగా రూ,20 వేలు,మాజీ సర్పంచ్ జినుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ రూ,5 వేలను గ్రామ నాయకులతో కలిసి విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమంలో లింగారావు పల్లి నాయకులు జగన్ మోహన్ రెడ్డి,సింగిరెడ్డి యలమంద రెడ్డి, రబ్బానీ,తదితరులు ఉన్నారు.